
చేర్యాల: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గజ్వేల్‌లోని లక్ష్మీప్రసన్న కాలనీలో..


నంగునూరులో..

సద్దుల సంబురం

సద్దుల బతుకమ్మ వేడుకలు జిల్లావ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. అనంతరం మహిళలు బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు.


హుస్నాబాద్‌రూరల్: జిల్లెలగడ్డలో..


మిరుదొడ్డిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


హుస్నాబాద్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కరచాలనం


వర్గల్: అనంతగిరిపల్లిలో..


చిన్నకోడూరు: ఇబ్రహీంనగర్‌లో..


దుబ్బాక: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

దుబ్బాకరూరల్: చికిత్స పొందుతూ వృద్ధుడు మృతిచెందిన సంఘటన మండలంలోని శిలాజీనగర్ లో జరిగింది. ఎస్‌ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 20వ తేదీన మాదూరి మల్లయ్య(78) తన ఇంటి వెనకాల ఉన్న మామిడి తోటలోకి వెళ్లాడు. కాలు జారి కింద పడడంతో తలకు బలమైన గాయమైంది. కుటుంబ సభ్యులు వెంటనే దుబ్బాక ప్రభు త్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ఏరి యా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

'ఈటలను గెలిపిస్తాం'

గజ్వేల్‌రూరల్/కొండపాక(గజ్వేల్): ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గజ్వేల్ బీజేపీ అభ్యర్థిగా ఈటల పేరును ప్రకటించడంతో ఆదివారం పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని దుద్దెడ, బందారం గ్రామాల్లో సంబురాలు జరుపుకున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పాలన


పార్టీలో చేరిన వారితో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని అల్వాల, అందె గ్రామాలకు చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాగా మండల పరిధిలోని కాసులాబాద్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దుబ్బాక ఆత్మకమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, కో ఆప్షన్ మెంబర్ ఎండీ అహ్మద్, సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య, బీఆర్‌ఎస్ నాయకులు నితిన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

దుబ్బాకటౌన్, మిరుదొడ్డి: ఎమ్మెల్యే రఘునందన్ రావుకు మొదటి జాబితాలోనే దుబ్బాక అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ఆదివారం బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్ట వంశీ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ప్రశ్నించే గొంతు రఘునందన్‌రావుకు ప్రజలు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకోజి ప్రవీణ్, మల్లుగారి రమణారెడ్డి, గాజుల భాస్కర్, పల్లె నేహాల్, మరాఠి బాబు, యాదగిరి, శ్రీకాంత్, మనోజ్, అంజి, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు ఆధ్వర్యంలో ఆదివారం మిరుదొడ్డిలో సంబరాలు జరుపుకున్నారు.


దుబ్బాకలో బీజేపీ నాయకుల సంబరాలు

కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, కొమురయ్య, రవి, కనకరాజు, నారాయణరెడ్డి, రజనీకాంత్, లింగం, రాజు, రాములు, గోపి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ నిజాయితీ


ప్రయాణికురాలికి బ్యాగును అందజేస్తున్న డిపో అధికారులు


బ్యాగ్‌లో ఉన్న నగదు, బంగారు, వెండి ఆభరణాలు

హుస్నాబాద్: ఆర్టీసీ బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలు నగదుతో కూడిన బ్యాగ్‌ను మరిచిపోగా కండక్టర్ బస్సులో ఉన్న బ్యాగును గుర్తించి తిరిగి సదరు ప్రయాణికురాలికి ఇచ్చి నిజాయితీ చాటుకున్నాడు. ఆర్టీసీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 21వ తేదీన టీఎస్ 36టీ 7207 ఎక్స్‌ప్రెస్ బస్సు హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు వెళ్తుండగా.. హుస్నాబాద్ పట్టణానికి చెందిన కోనేటి లత ఇదే బస్సులో సిద్దిపేట నుంచి హుస్నాబాద్ వరకు టికెట్ తీసుకొని ప్రయాణించారు. బస్సు దిగిన తర్వాత లత తన బ్యాగ్‌ను మరిచిపోయి ఇంటికి వెళ్లింది. బస్సు డిపోనకు వెళ్లిన తర్వాత డ్యూటీలో ఉన్న కండక్టర్ నరహరి బస్సును చెక్ చేయగా బ్యాగ్‌ను గుర్తించి డిపో అధికారులకు అప్పగించారు. బ్యాగు తెరిచి చూడగా అందులో రూ. 50 వేల నగదు, 6 తులాల బంగారం, 10 తులాల వెండి ఉన్నట్లు నిర్ధారించారు. బ్యాగులో ఉన్న ఆధార్ కార్డుపై ఉన్న ఫోన్ నంబర్ ఆధారంగా లతకు సమాచారం అందించారు. ఈనెల 22న ఎస్టీఐ, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో డిపోనకు వచ్చిన లతకు బ్యాగును అందజేశారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్‌ను డిపో అధికారులు అభినందించారు.

క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారితో నర్సారెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్‌లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం రాబోతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మహేష్, మహేందర్‌రెడ్డి, మల్లేశం, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీలకు విశేష స్పందన

బెజ్జంకి(సిద్దిపేట): కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వడ్లూరులో శనివారం ఇంటింటికీ వెళ్లి ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌గౌడ్, పులి సంతోష్, రాజయ్య, కొమురయ్య, షాబుద్దీన్, మనోజ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

టికెట్లు ఇవ్వని పార్టీలు ఓట్లు అడగొద్దు


మాట్లాడుతున్న సంఘం నాయకులు

హుస్నాబాద్: బీసీ మహిళలకు టికెట్లు ఇవ్వని పార్టీలు మహిళల ఓట్లు అడగొద్దని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్ అన్నాడు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. బీసీలకు అధిక ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ డబ్బు సాకుగా చూపి రాజకీయంగా ప్రాధాన్యం కల్పించడం లేదని వాపోయారు. సమావేశంలో సంఘ నాయకులు అనంతస్వామి, చొక్కాచారి తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండంలోని లకుడారంలో సఫాయి కార్మికులకు దసరా పండుగ సందర్భంగా ఆదివారం సర్పంచ్ కందూరి కనకవ్వ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు దేవి రవీందర్ దుస్తులు పంపిణీ చేశారు.